# మా మద్దతు శ్రీనివాస్‌గౌడ్‌కే బిసి సమాజ్ వెల్లడి..!

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్‌కు బిసి సమాజ్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంఘం సూర్యారావు అన్నారు. బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ప్రధాన రాజకీయ పార్టీలు ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థులను చూసుకుంటే రెడ్డి సామజిక వర్గానికి కేటాయించడం జరిగింది. బిసి సమాజ్ ప్రధాన ఉద్దేశం పార్టీలకతీతంగా, మతాలకతీతంగా బిసి అభ్యర్థులను బలపరచడం, వారు గెలుపునకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇదే ప్రధానమైన ఉద్దేశ్యంతో బిసి సమాజ్ బిఆర్ఎస్ బలపరిచిన శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఉద్యోగ సంఘం నేతగా, టిఎన్‌జిఓస్ అధ్యక్షునిగా వివిధ హోదాల్లో పనిచేసి రాష్ట్ర సాధనలో తనవంతు కృషి చేశాడని గుర్తు చేశారు. బిసిలలో ఉమ్మడి జిల్లాలోనే బలమైన నేతగా ఉన్న శ్రీనివాస్‌గౌడ్ గెలిపిస్తే అసెంబ్లీలో బిసివాదం బలపడే అవకాశం ఉందన్నారు. ప్రతి కార్యక్రమం అభివృద్ధి ఫలాల కింది కులాలకు చేరవేయడంలో శ్రీనివాస్‌గౌడ్ పాత్ర చాలా గొప్పదన్నారు. శ్రీనివాస్‌గౌడ్‌ని అసెంబ్లీకి పంపాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ తీర్మాణం చేసింది. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాససాగర్, కో కన్వీనర్ సత్యం, బిసి సమాజ్ పాలమూరు నియోజకవర్గం కో కన్వీనర్ ఎస్. రాజేందర్‌గౌడ్, ఆర్.సత్యం, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, కో కన్వీనర్ రాజేష్, బిసి సమాజ్ సభ్యులు విశ్వనాథం, రఘు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు తెలుపుతున్న బిసి సమాజ్ నాయకులు


మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## మహబూబ్‌నగర్‌లో ప్రతిపక్షాలు ఖాళీ..

**బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి మాజీ కౌన్సిలర్.. ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి మహబూబ్‌నగర్‌లో ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని ఇతర పార్టీల నుండి క్యూ కడుతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బిజెపికి చెందిన 42వ వార్డు మాజీ కౌన్సిలర్ గోనెల పల్లవి, ఆమె భర్త గోనెల విజయ్‌కుమార్, కుమ్మరివాడికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు శంకర్, మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత పదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకున్నామని సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లోనూ, దేశంలోనే నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల సతీష్, కట్టా ఆనంద్ ఉన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారు..

**మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త :** ఆదివారం మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ సోమవారం మహబూబ్‌నగర్‌లో మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్‌తో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.మారుతున్న మహబూబ్‌నగ్ ముఖచిత్రం పేరిట నియోజకవర్గ అభివృద్ధిపై రచించిన పుస్తకాన్ని శేఖర్‌కు అందజేశారు. గత 10ఏళ్లలో మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఈఎన్నికల్లో లక్ష ఓట్లమెజార్టీతో గెలవడం ఖాయమని అందుకు తామంతా కృషి చేస్తామని ఈసందర్భంగా శేఖర్ పేర్కొన్నారు. అభివృద్ధికి చిరునామా అయిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మరోసారి ఘనవిజయం సాధించేందుకు అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రజలంతా తమ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో ఎర్రశేఖర్

## నవంబర్ 3నుండి నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలి..

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 30 ప్రభాతవార్త :** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తహసిల్దార్‌లతో ఎంసిసి టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మ్ సి1 నుండి సి 8 వరకు సమర్పించే విషయాలు, అదేవిధంగా క్రిమినల్ ఆంటిసిడెంట్లు, ఆస్తులు తదితర ప్రక్రియ మొత్తం వివరించాలని తెలిపారు. ఫారం 6 పెండింగ్‌లో ఉన్నాయని 5లోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎపిక్ కార్డులు త్వరగా అందజేయాలని వారి నుండి అకనాలజీమెంట్ తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌టిఎఫ్‌టి టీంలో రెగ్యులర్‌గా రిపోర్టులు పంపాలన్నారు. 12డి ఫార్మ్ పంపిణీ చేయాలి, ఎఆర్ఓలు ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థి వారి అకౌంట్ తీసుకోవాలన్నారు. అలాగే అఫిడవిట్‌తో వారి క్రైమ్ రిపోర్టు చెక్ చేయాలన్నారు. నామినేషన్ ఆన్‌లైన్‌లో చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి ఫోటోలు తీసుకోవాలని తెలిపారు. వారి డిపాజిట్ తీసుకోవాలని మూడు వాహనాలకు అనుమతి ఇచ్చి ఐదు మందిని మాత్రమే నామినేషన్‌కు పంపాలన్నారు. ఫారం ఎ ఫారం బి 26 తదితర అందుబాటులో ఉంచాలన్నారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి 10 వరకు జరిగే నామినేషన్ ప్రక్రియలో 11 నుండి మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. ప్రతి నామినేషన్‌కు ఒక ప్రపోజల్ వారి వివరాలు ఉండాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

## ప్రియాంకగాంధి సభను విజయవంతం చేయండి..

**బిజినేపల్లి,అక్టోబరు 30 ప్రభాతవార్త :** కొల్లాపూర్‌లో జరిగే ప్రియాంకగాంధి సభకు కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో సోమవా రం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.రాజేష్ ఈ ప్రాంత సమస్యలను తెలుసుకున్నారని, ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. అలాంటి నాయకుడు కాంగ్రెస్ కార్యకర్తలు సహకారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపితే ఇక్కడ కాంగ్రెస్ విజయం తథ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇక్కడకు వచ్చిన కార్యకర్తల ఉత్సాహాన్ని - మిగతా2లో..


దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఆయా గ్రామాల ప్రజలు

# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**- కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్**



విసిలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి , వనపర్తి ప్రతినిధి, నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నవంబర్ 3 నుండి శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా లోని రిటర్నింగ్ అధికారులు వెంటనే రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇ.రవినాయక్ ఆదేశించారు. ఈ సమావేశాల్లో అభ్యర్థులు నామినేషన్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్పించాల్సిన అఫిడవిట్లు, ఫారం సి 1 నుండి సి 8 వరకు సమర్పించే సమయాలు, అదేవిధంగా క్రిమినల్ అంటిసిడెంట్లు, ఆస్తులు తదితర ప్రక్రియ మొత్తం వివరించాలని తెలిపారు. సోమవారం ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్‌వ్యాస్ నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమతులు ఎక్స్పెండిచర్, ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్‌ఓలతో సమీక్షిస్తూ నామినేషన్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఎఫ్ఎస్‌టి,ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి, ఎక్స్పెండిచర్ బృందాలకు మరోసారి శిక్షణ ఇవ్వాలని, ఈ కమిటీలు వారి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనుమతులన్ని సువిధ ద్వారా పొందేందుకు రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవగాహన కల్పించాలని, అదేవిధంగా సి విజిల్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, పెద్ద మొత్తంలో ప్రజలు సి విజిల్ ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎఫ్ఎస్‌టి బృందాలు నగదుతో పాటు, మద్యం సీజ్ చేయడంపై దృష్టి సారించాలని, అలాగే జిల్లాను దాటి మద్యం, నగదు, నార్కొటిక్ డ్రగ్స్ వంటివి బయట ప్రాంతాలకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని, ఎక్సైజ్ బృందాలు మరింత చురుకుగా పనిచేసి మద్యం, నగదు రవాణాను అరికట్టాలని ఆదేశించారు. పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేకించి సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించాలని పోలింగ్‌కు ముందు రోజు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ రోజు ఎదురయ్యే సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో నేర్పించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ మద్యం, నగదు సీజ్ చేయడం, లిక్కర్ అదేవిధంగా ఎఫ్ఎస్‌టి రెండవ బృందం ఏర్పాటుకు జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. అంతకు ముందు ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, సువిధ, సి విజిల్, ఎక్స్పెండిచర్ ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత సమర్పించే అఫిడవిట్లు, క్రిమినల్ యాంటిసిడెంట్స్, ఆస్తుల వివరాలను తప్పనిసరిగా ఈసిఐ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, కెవైసి ఆప్‌లో సైతం వీటిని ఉంచాలని చెప్పారు. ఓటరు జాబితాకి సంబంధించి స్వీకరించిన ఫారం 6,ఇతర ఫారాలను అక్టోబర్ 19 లోగా పరిష్కరించాల్సినవి మిగిలి పోయి ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఓటరు గుర్తింపు స్లిప్పులు, ఫొటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఫైనలైజేషన్, పోలింగ్ పార్టీలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఆయా డిపార్టుమెంట్ వారిగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి వాటిపై ఆయన సలహాలు, సూచనలు ఇచ్చారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 1745 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని, అందువలన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారులు సివిజిల్ ఆప్‌పై ఇంకా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఎక్స్పెండిచర్ ఇంఛార్జి పంకజ్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ ఈ ఎస్ఎంఎస్‌లో స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, ఇతర వివరాల నమోదు, ఎంసిఎంసి, అభ్యర్థుల కరపత్రాలు, పోస్టర్ల ముద్రణ, సోషల్ మీడియా, ఎలక్షన్ సందర్భంగా జప్తు చేసిన మొత్తం, విడుదల, జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటి తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మహబూబ్‌నగర్ ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



విసికి హాజరైన కలెక్టర్, ఎస్పీ

**నాగర్‌కర్నూల్‌లో..** నవంబర్ 03న ఎన్నికల నోటిఫికేషన్ నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం న్యూఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబడుతుందని, అదే రోజు నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది కాబట్టి అందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 100 మీటర్ల హద్దులు ఏర్పాటు చేసుకోవం, అవసరమైన పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందిగా చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ సువిధా యాప్ ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు తగిన సాంకేతిక పరిజ్ఞానం, సహకారం అందించే సమయాన్ని సూచించే ఒక గోడ గడియారం పెట్టుకోవాలని తెలిపారు. అభ్యర్థులపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏమైనా ఉంటే వాటిని కేవైసీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తద్వారా ప్రజలందరు తెలుసుకునే విధంగా యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. అభ్యర్థులకు ఎన్నికల ప్రచార వ్యయం, నిర్వహణకుసంబంధించిన ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరిపించాలని సూచించారు. నూతన ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవడానికి అక్టోబర్ 31 చివరి తేదీ అని, వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికి ఓటరు జాబితాలో పేరు చేర్చడమే కాకుండా ఎపిక్ కార్డులు ముద్రించి పంపించాలని తెలిపారు. నవంబర్ 10 తర్వాత ఓటర్ల స్లిప్పులు ఓటర్లకు అందించే విధంగా కార్యాచరణ చేసుకోవాలని, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోస్టల్ బ్యాలెట్‌లు, బ్రెయిలీ లిప్ బ్యాలెట్‌లు అవసరమైన మేరకు ముద్రించి ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్‌లు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు తీసుకొని వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోం ఓటింగ్‌కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సీజర్ కమిటీకి సంబంధించి ప్రజల నుంచి ఎక్కవ ఫిర్యాదులు రాకుండా పారదర్శకతతో పట్టుకున్న నిధులు, ఆభరణాలు సీజ్ చేయాలని తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టేందుకు తరలించే నిధులు ఎక్కడ దొరికిన సీజ్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తే 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన నిముషాల వ్యవధిలో చేరుకొని పరిష్కరించే విధంగా సమీకృత కంట్రోల్‌రూం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి - మిగతా2లో..

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా: చిట్టెం

**అమరచింత,అక్టోబర్ 30,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్దిని చూసి మరోసారి ఆదరిస్తే మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ది చేసి చూసిస్తానని మక్తల్ టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరేడి నరేష్ రెడ్డి వెంచర్లో ఏర్పాటుచేసిన మండల టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కిందని,ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతు భీమా,రైతుబంధు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అనేక సంక్షేమ పథకాలు దేశంలోనే అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో అనేక పార్టీలు ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు వారెంటే లేదని ప్రజలు అలాంటి మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను - మిగతా2లో..


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి

## సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి...

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి ప్రజల చేతిలో సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఓటర్లను ప్రలోభాలు పెట్టిన, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైన సరే సమాచారమివ్వవచ్చునన్నారు. ఫిర్యాదు అందిన 100 నిముషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎన్నికల కమిషన్ ప్రజల చేతిలో సీ విజిల్ యాప్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైన సరే సీ విజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి విజిల్ ద్వారా చేసే ఫిర్యాదు దారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించాలంటే ప్రజలు తమ కళ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సీ విజిల్ యాప్ సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలాసులు వైందన్నారు. ఇంగ్లీష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.


జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 30,ప్రభాత వార్త :** ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజల చేతిలో సి విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎక్కడ ఓటరుకు ప్రలోభాలు పెట్టినా,ఓటరును భయ బ్రాంతులకు గురిచేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వొచ్చు,ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్‌ను స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు.సి.విజిల్ ద్వారా చేసే ఫిర్యాదు దారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సివిజిల్ యాఫ్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు.ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపిచవచ్చు. వనపర్తి జిల్లాలో సివిజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.


జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్

# బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందే..!

**-భారత పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం...**

**-చరిత్ర సృష్టిస్తాం... 80కి పైచిలుకు స్థానాలు కాంగ్రెస్ కైవసం...**

**-సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ, బీఆర్ఎస్ పాలన రాక్షసంగా కొనసాగించి బడుగు, బలహీన వర్గాల ప్రజల రక్తం పీల్చి దండుకుంటున్నారని, నిత్యావసర సరుకుల ధరలను నింగికెగిసేలా పెంచి సగటు మానవుల కడుపు కాలస్తున్న దౌర్భగ్యమైన పాలనకు చరమగీతం పాడుదామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశాన్ని పరిరక్షించి భారత ప్రజల ఔనత్యాన్ని చాటి చెప్పేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి పల్లె పల్లెన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తొలిసారిగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో నవంబర్ 1న అడుగు పెట్టబోతున్నారని ఆయన తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో నవంబర్ 1న బీఎస్ఎన్ఎల్ స్థలంలో మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఆ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా కల్వకుర్తికి చేరుకుంటారని, కల్వకుర్తి సభ ముగిసిన అనంతరం కల్వకుర్తి నుంచి జడ్చర్ల వరకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మార్గమధ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో ముచ్చటిస్తారని ఆయన పేర్కొన్నారు. జడ్చర్ల నుంచి షాద్‌నగర్ వరకు రోడ్డు మార్గంలో వెళ్లనున్నారని ఆయన తెలిపారు. కల్వకుర్తి చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అఖండ విజయం సాధించి చరిత్రను సృష్టిస్తామని ఆయన హితవు పలికారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ధోరణిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి దేశ, రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి పాటు పడుతామని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంత ప్రజలు కాంగ్రెస్ గెలుపు కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 80కి పైచిలుకు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాచరిక కుటుంబ పాలనను తరిమికొడుతామని ఆయన పేర్కొన్నారు. కుటుంబ పాలనలో విసిగిపోయిన తెలంగాణ ప్రజలకు విముక్తి పరిచి రాష్ట్ర ప్రజల, అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ఆయన గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్, మునీర్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాయితీ సాయిరెడ్డి, యాట నర్సింహ్మ, మోతిలాల్‌నాయక్, సంజీవ్‌కుమార్‌యాదవ్, పర్వత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి


సభ స్థలాన్ని పరిశీలిస్తున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి

## మంత్రి నిరంజన్ రెడ్డిని ఆశీర్వదించండి..

**అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తాడు.. మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి**

**వనపర్తి క్రైం,అక్టోబర్ 30,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నిరంజన్ రెడ్డిని ఆశీర్వదించాలని మంత్రి సతీమణి వాసంతి ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని పాతపల్లి,తిప్పాయి పల్లిగ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డికి నియో జకవర్గంలోని ప్రజలందరూ కుటుంబ సభ్యు లేనన్నారు.నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే మంత్రి నిరంజన్ రెడ్డి తన ధ్యేయంగా పెట్టుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని ఆమె గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి వనపర్తి శాసనసభకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోటీ చేస్తున్నారని ప్రజందరూ ఆయన ఆశీర్వదించి ఆదరించి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఆమె వెంట స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు..

**మూసాపేట,అక్టోబరు 30 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరిధిలోని సంకలమద్ది గ్రామంలో సోమవారం మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలపై తొలిసంతకం ఉంటుందని 6 గ్యారంటీల పథకాలు పక్కాగా అమలవుతాయని తెలిపారు. కార్యక్ర మంలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, గొల్ల రత్నయ్య, టీచర్ నారాయణ, ఆంజనేయులు, కావలి నారాయణ, శ్రీనివాసులు, గౌతమ్, అజయ్, తిరుపతి, నాగరా జు, వంశి, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన సింగిల్‌విండో డైరెక్టర్ 60 మంది కార్యకర్తలు

**మల్దకల్,అక్టోబరు30 ప్రభాతవార్త:** బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది కార్యకర్తలు సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున నిలబడిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఎంపిపి రాజారెడ్డి,సత్యారెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, వెంకట్రాముడు,పెద్దపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో వికలాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు : ఎంపీడీవో కథలప్ప

**వీపనగండ్ల,అక్టోబర్ 31,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రం పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవడానికి సౌకర్యంగా ఉండేలా ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల పరిశీలన మండల అధికారి కథలప్ప తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నాగర్ల బండ తండా గ్రామపంచాయతీ లోఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.విద్యుత్ సౌకర్యం,ఫ్యాను,తాగునీటి వంటి అన్ని వసతులు కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.



## నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేసుకోవడం జరిగింద న్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదన పు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, నాగర్‌కర్నూల్, అచ్చంపేట రిటర్నింగ్ అధికారులు వెంకట్‌రెడ్డి, గోపిరామ్, జిల్లా నోడల్ అధికారులు నర్సింగ్‌రావు, పత్యానాయక్, ఊష, ఫయాజుద్దీన్, రమాదేవీ, శ్రీనివాస్, బాబు తదితరులు ఉన్నారు.

**ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలి**

**నారాయణపేటలో...** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్ అన్నారు. సోమవారం ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై ఆయన న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్, ఎస్పీ, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయ పాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవిఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.ఈవిఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటి ప్రతిరోజు వచ్చే అప్పీల్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిలాల ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతం, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, డిఎస్పీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రియాంకగాంధి సభను విజయవంతం చేయండి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, ఇక కాంగ్రెస్‌కు తిరుగులేదని అనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రజలందరికి మంచి జరగాలని తప న పడుతున్నానని భవిష్యత్‌లో మంచే జరుగుతుందన్నారు. అంతకు ముందు నాగం జనార్ధన్‌రెడ్డి అనుచరులైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దెరాములు, డిసిసి ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలుతో పాటు 20 మంది కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కూచుకుల్ల రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి, నియోజవర్గ అబ్జర్వర్ సునిత, రాజేశ్వర్‌రెడ్డి సతీమణి సరిత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అమృత్‌రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, మలిశెట్టి వెంకటస్వామి, రామకృష్ణ, మన్యానాయక్, వాల్యానాయక్, పులిదండ నగేష్, మస్నూరి బంగారయ్య, హనుమంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలపై అవగాహన..

**ఉప్పునుంతల,అక్టోబరు 30 ప్రభాతవార్త :** గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై మండల కాంగ్రెస్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండలంలోని వెల్టూరు, మర్రిపల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బలపర్చిన డా.వంశీకృష్ణ హాజరై కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోమవారం మండలంలోని సదగోడు, మొల్గర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల బృందం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ విజయభేరి సభలో సోనియాగాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను గడప గడపకు తిరుగుతూ కార్డులను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, సదగోడు ఎంపిటిసి ఇటిక్యాల కవిత తిరుపతిరెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సుఖజీవన్‌రెడ్డి, సీమర్ల మల్లారెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి సదగోడు, మొల్గర గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండలంలో జోరుగా పార్టీ ఫిరాయింపులు...**

మండలంలో జోరుగా పార్టీ ఫిరాయింపులు పోటాపోటీగా కండువాలు కప్పుతూ నాయకులు ఎన్నికల ప్రకటన వెలువడిన నాటినుంచి మండలంలో పార్టీ ఫిరాయింపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలను పార్టీలో చేర్చుకునేందుకు ఉత్సాహం చూయిస్తున్నారు. గత పదిరోజుల నుంచి వందల సంఖ్యలో పార్టీ ఫిరాయింపులు కొనసాగుతుండడంతో ఫిరాయింపుల జోరు చర్చ ఒక స్థాయిని మించి జరుగుతుంది. ప్రధానంగా అధికార పార్టీ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ కోటను బీటలు పరిచేందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణం కట్టుకుని పనిచేస్తున్నారు. బిఆర్ఎస్ తరపున గెలిచిన ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి అనంత ప్రతాపరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డిలు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి నేటివరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి నేటివరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. వారికి ధీటుగా కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా. వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించగా, కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వారికి అచ్చంపేట బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

ప్రధానంగా మండలంలో ఉప్పునుంతల, వెల్టూరు, పెనిమిళ్ల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల బృందం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇటీవల సర్పంచు, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా వెల్టూరు గ్రామానికి చెందిన మాజీ సర్పచ్ రాగి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గున్నమోని లింగమయ్య, సాగునీటి సంఘం మాజీ ఛైర్మన్ బూసిరాజు మల్లయ్య, సోషల్ మీడియా ప్రతినిధి దళిత సంఘం యువ నాయకుడు గుద్దటి బాల్‌రాజులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



సదగోడులో గ్యారంటీ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వెల్టూరులో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు డా. వంశీకృష్ణ

## వెల్దండ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్‌లోకి...

**వెల్దండ సర్పంచ్‌తో సహా 12 మంది సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీ.. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక..**

**వెల్దండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది.వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో పాటు మరో 12 మంది సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీ జయప్రకాష్‌తో పాటు పలువురు నేతలు సోమవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కలిసిన వారిలో సర్పంచ్‌లు వావిళ్ల వెంకటమ్మ, రాంచంద్రారెడ్డి, రేవతి రాజశేఖర్, రామకృష్ణ, బుజ్జి లక్ష్మణ్‌నాయక్, భీరయ్య, మంగ్లీతక్యానాయక్, కవిత సరేందర్, ఇస్లావత్ కుమార్, పత్యానాయక్, కోమిటి, పోతేపల్లి ఎంపీటీసీ చిట్టి కాదురాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవినాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ గండయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్యడౌడ్, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య, గోప్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ రాజు, యువ నాయకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, సావిత్రి, జాహేదా, ఉప సర్పంచ్ శ్రీనునాయక్‌తో పాటు తదితరులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీసర్పంచ్ బృంగిఆనంద్‌కుమార్,సింగిల్‌విండో వైస్‌చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్,మోతిలాల్‌నాయక్, పర్వత్ రెడ్డి,వెంకట్‌రెడ్డి,సాయిరెడ్డి, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, మీసాల అంజయ్య తదితరులు ఉన్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యెన్నం భూపతిరెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్‌లు, ఎంపీపీ, ఎంపీటీసీ, నేతలతో కసిరెడ్డి నారాయణరెడ్డి

## బారాసతోనే భరోసా..! గిరిజన అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట..

**గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నాయక్**



**బాలానగర్,అక్టోబరు 30 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గిరిజనులకు భరోసా కలుగుతుందని, గతంలో ఏ ప్రభుత్వంలో చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు జర్పుల లక్ష్మణ్ నాయక్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని, విద్యారంగంలో నాణ్యమైన విద్య అందజేస్తుందని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం జడ్చర్ల నియోజకవర్గంలో నాలుగు గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మన ఊరు మనబడి కింద విద్యార్థులందరికి పౌష్టికాహారం అందజేస్తున్నారని, గిరిజనుల ఆత్మగౌరవం కోసం తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో రెండు కోట్లతో బంజారా భవన్ నిర్మాణం, ప్రతి మండల కేంద్రంలో 20 లక్షలతో ఎస్టీ కమిటి హాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, రైతుభీమా, రైతుబంధు పథకాలు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గల తండాలకు అంతర్గత రహదారులు, బిటిరోడ్లు సౌకర్యాలు కల్పించిందని అన్నారు. గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం, గిరివికాసం కింద సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మిషన్ కాకతీయ పథకం ద్వారా కాలువలు, చెరువుల పూడికలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్స్, ప్రతి తండాలలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తండాలలో సిసి రోడ్లు నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం జరుగుతుందని, నీటి పారుదల సౌకర్యాల కల్పన, గిరిజనులు అత్యధికంగా ఉన్న నేపథ్యంలో బాలానగర్‌లో 6 నుండి 30 పడకల అసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడం జరిగింద న్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వర్తించని పలు రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందజేయబడుతుందని, భవిష్యత్తులో కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు ప్రతి మహిళకు 3 వేల పింఛన్, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఒక్కరికి జీవిత భీమా సౌకర్యం తదితర పథకాలను కల్పిస్తుందని అన్నారు. ఎన్నో రకాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి జడ్చర్ల ఎమ్మెల్యే డా.లక్ష్మారెడ్డికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని లక్ష్మణ్‌నాయక్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక..

**వీపనగండ్ల,అక్టోబర్ 31,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల పరిధిలోని సంపత్‌రావు పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం కొల్లాపూర్ లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వారిలో మాజీ సర్పంచ్ నరసింహ నాయక్,వార్డు నెంబర్ సహదేవుడు,ఎరుకల శేఖర్ తో పాటు 30 మంది నాయకులు చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు గోదాల బీరయ్య తెలిపారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి భారీగా వలసలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మెజార్టీ సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా మంగళవారం కొల్లాపూర్ లో జరిగే పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభకు కాంగ్రెస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రజాభేరిసభను విజమవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా ఇందిరా గాంధీ మనవరాలు ప్రియాంక గాంధీ ముఖ్యఅతిధిగా హాజరవుతు న్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు

## నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 30,ప్రభాతవార్త :** నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ తేదీ నుండి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం న్యూఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి,జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ పై దిశాని ర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం.జరుగుతుందని, అదేరోజు నుండి అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది కాబట్టి అందుకు అవసర మైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు.100 మీట ర్ల హద్దులు ఏర్పాటు చేసుకోవడం,అవసరమైన పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలన్నారు.ఆన్లైన్ సువిధా యాప్ ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు తగిన సాంకేతిక పరి జ్ఞానం, సహకారం అందించే విధంగా చూసుకోవాలన్నారు.సరైన స మయాన్ని సూచించే ఒక గోడ గడియారం పెట్టుకోవాలని తెలిపా రు. అభ్యర్థులపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏమైనా ఉంటే వాటిని కే.వై.సి. యాప్‌లో అప్లోడ్ చేయాలని తద్వారా పోస్టల్ బ్యాలెట్లు,బ్రెయిలీ లిపి బ్యాలెట్‌లు అవసరమైన మేరకు ముద్రిం చి ఎనికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్‌లు ఫెసిలి టేషన్ సెంటర్లో ఓటు తీసుకొని వేసేంధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.హోమ్ ఓటింగ్‌కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.సీజర్ కమిటీకి సంబంధించి ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు రాకుండా పారదర్శకతతో పట్టుకున్న నిధులు ఆభరణాలు సీజ్ చేయాలని తెలిపారు.ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టేందుకు తరలించే నిధులు ఎక్కడ దొరికిన సీజ్ పకడ్బందిగా సీజ్ చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తే 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన నిమిషాల వ్యవధిలో చేరుకొని పరిష్కరించే విధంగా సమీకృత కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవడం జరిగింద న్నారు.ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి,వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు,అందరూ నోడల్ అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణ పై దిశానిర్దేశం చేసిన డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సతీష్ వ్యాస్

## నేడు తిమ్మాయిపల్లి తండాకు ప్రియాంకగాంధి రాక



**అడ్డాకుల,అక్టోబరు 30 ప్రభాతవార్త:**అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తండాకు నేడు 12 గం.లకు ఏఐసిసి కార్యదర్శి ఇందిరమ్మ మనవరాలు ప్రియాంకగాంధి విచ్చేసి గిరిజన బంజారా సోదరీమణులతో మమేకమవుతారు.ఈ సందర్భంగా ఏఐసిసి ఇంఛార్జి సెక్రెటరీ రోహిత్ చౌదరి,నియోజకవర్గ కాంగ్రెస్‌అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి మండల నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ భద్రత అధికారులతో ప్రియాంకగాంధి పర్యటనకు సంబంధించిన అంశాలను చర్చించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటశ్రీహరి, మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బషీర్‌గోరిని పరామర్శించిన జడ్పీటిసి

**అడ్డాకుల,అక్టోబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మండల కోఆప్షన్ ఖాజాగోరి తండ్రి బషీర్ గోరి అనారోగ్యం కారణంగా జిల్లాకేంద్రంలోని జివికెఆర్ న్యూ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆయన పరామర్శించి వైద్యులతో ఆరోగ్య పరిస్థితిని అడిగి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు చంద్రమోహన్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఎల్లాగౌడ్, నిరంజన్‌గోరి, బొడ్డు రమేష్, సూర్యమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

**అడ్డాకుల,అక్టోబరు 30 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన పత్రికా రిపోర్టర్ భాన్కర్ చారి మాతృమూర్తి వడ్ల జానకమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి మృతురాలి స్వగృహానికి వెళ్లి ఆమె పార్థీవదేహానికి నివాళులర్పిస్తూ కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.వీరితోపాటు మండల సింగిల్ విండో అధ్యక్షులు జితెం దర్‌రెడ్డి, ఎంపిటిసి రంగన్నగౌడ్, దేవేందర్‌రెడ్డి, దానియేలు, వెంకటేష్ యాదవ్, మనోహర్, శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆల




**మూసాపేట,అక్టోబరు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి యాసిన్ పాషా, తల్లి గౌసియాబేగం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా: చిట్టెం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

టిఆర్ఎస్ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన కార్యకర్తలను కోరారు. అలాగే మండలంలోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు 30 రోజులు కష్టపడి పని చేయాలని టిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షురాలు చిట్టెం సుచరిత,మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్,టిఆర్ఎస్ పార్టీ అమరచింతం అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్,టిఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి,నాగభూషణం గౌడ్,చుక్క ఆసి రెడ్డి,రఫీ, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలకు ఉచిత కరాటే శిక్షణ



అమ్మాయిలకు కరాటే శిక్షణ ఇస్తున్న దృశ్యం

**బాలానగర్, అక్టోబరు30 ప్రభాతవార్త:** విద్యార్థినులకు, అమ్మాయిలకు ఉచితంగా కరాటే విద్యనందించిన కరాటే మాస్టర్‌ను సన్మానించడం జరిగిందని తెలిపారు. సోమవారం మండల కేంద్రం బాలానగర్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య మాస్టర్‌కు న్యూ పవర్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ తరపున ఘన స్వాగతం పలకడం జరిగిందన్నారు. అమ్మాయిల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని తెలిపారు. మాస్టర్ చెన్నయ్య విద్యార్థులకు గ్రేడింగ్ ఆధారంగా కరాటే బెల్ట్స్ ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో మాస్టర్ రవికుమార్, శ్రీను, నవీన్, అశోక్, వీణ, సుష్మిత, దీక్షిత, భాను, లక్ష్మి పాల్గొన్నారు.

## అనుమతి లేని కట్టడాలకు నోటీసులు జారీ



అక్రమ నిర్మాణాలకు నోటీసులు అంటిస్తున్న పంచాయతీరాజ్ సిబ్బంది

**బిజినేపల్లి, అక్టోబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి లేని కట్టడాలకు సోమవారం పంచాయతీ కార్యదర్శి మహేష్‌నాయక్ నోటీసులు జారీ చేశారు. అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులకు గతంలో పలుసార్లు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో చివరిసారిగా నోటీసులను నిర్మిస్తున్నభవనాలకు అంటించినట్లు తెలిపారు. కొందరు గతంలో నోటీసులు జారీచేసిన అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా రాత్రింబవళ్లు నిర్మాణాలను చేపట్టారని వివరించారు. ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు నేరుగా అక్రమంగా నిర్మిస్తున్న భవనం దగ్గరకు వెళ్లి నోటీసులు అంటించి చివరిసారిగా అనుమతులు తీసుకోవాలని హెచ్చరించినట్లు పేర్కొ న్నారు. అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలను అలాగే చేపడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రమ కట్టడాలను తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి మహేష్‌నాయక్ తెలిపారు.

# కెసిఆర్ వస్తేనే అన్ని వర్గాలకు సంక్షేమం

- కెసిఆర్ అంటేనే నమ్మకం, భరోసా
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**చిన్నచింతకుంట, అక్టోబరు30 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి పాస్టర్స్ క్రిస్టియన్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో మరోమారు భారత రాష్ట్ర సమితి అధికారంరావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను వమ్ము చేయకుండా ప్రతి గడపకు సంక్షేమ పథకాన్ని అందించామని మరోమారు ఆశీర్వదించాలని ఆయన కోరారు. కెసిఆర్ అంటేనే నమ్మకం, భరోసా కలిగిన నేతని ఆయన కొనియాడారు. కెసిఆర్ మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని రూపొందించారని అలాంటి మేనిఫెస్టోలో ప్రతి సంక్షేమాన్ని అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని ఆయన తెలిపారు. క్రిస్టియన్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కెసిఆర్ ఉన్నంతవరకు దళితబంధు, రైతు బంధు అమలవుతాయని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓట్లు వేయాలని ఆయన కోరారు. అనంతరం ప్టాసర్లు ఎమ్మెల్యే ఆలను ప్రార్థనలతో ఆశీర్వదించారు. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మ, ఎంపిపిహర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిఉషారాణి, పాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కోదండపురం సర్పంచ్



సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోదండపురం గ్రామ సర్పంచ్ సుంకన్న, ఆయన అనుచరులు

**ఇటిక్యాల, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ సుంకన్న అధికార పార్టీని వీడి సోమవారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి సర్పంచ్ సుంకన్నను ఆహ్వానించారు. అయితే అలంపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిని సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అబ్రహంను ప్రకటించిన నేటివరకు బిఫామ్ ఇవ్వకపోవడంతో అధికార పార్టీలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎంపి మంద జగన్నాథంల మధ్య పార్టీలో త్రిముఖ పోటీ నెలకొనడంతో పార్టీ అధిష్టానం ఎవరికి బిఫామ్ ఇవ్వాలో తేల్చులేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ సుంకన్న, అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకన్నను మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అభినందిస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసంపని చేయాలనిపార్టీలో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని వారికి హామీఇచ్చారు. వారితో పాటుగ్రామ యువకులుపార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రాజశ్యామలా యాగం



రాజశ్యామలా యాగం నిర్వహిస్తున్న దిలీప్ ఆచారి

**బిజినేపల్లి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం భక్తి శ్రద్ధలతో రాజశ్యామల యాగం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇంఛార్జి దిలీప్ ఆచారి నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని రాజశ్యామలాయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య నియమ నిష్టలతో శాస్త్రోక్తంగా రాజశ్యామలాయాగం భక్తిభావంతో కొనసాగింది.

# చంపుకుంటారో బతికించుకుంటారో ప్రజలదే నిర్ణయం

- తుదిశ్వాస వరకు మక్తల్ గడ్డ రుణం తీర్చుకుంటా
- 30 సంవత్సరాల తర్వాత మనకు అవకాశం వచ్చింది
- అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి



మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి



పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వాకిటి శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు30 ప్రభాతవార్త:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ దక్కించుకున్నానని రాబోయే ఎన్నికల్లో తనను చంపుకుంటారో లేక బతికించుకుంటారో అన్నది మక్తల్ నియోజకవర్గం ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. తన తుదిశ్వాస ఉన్నంతవరకు తాను పుట్టిన గడ్డ మక్తల్ నియోజకవర్గం సేవ చేసుకుంటూ రుణం తీర్చుకుంటానని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మక్తల్ నుంచి శ్రీహరి పేరును ఖరారు చేసిన తర్వాత తొలిసారిగా మక్తల్‌కు వచ్చిన శ్రీహరికి కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేలాది సంఖ్యలో అభిమానులు వాకిటి శ్రీహరి నివాసానికి తరలివచ్చి శాలువా పూలమలలతో సత్కరించి అభినందనలు తెలపడంతో పాటు రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి శాసనసభలో మక్తల్ ఎమ్మెల్యేగా అడుగు పెట్టాలని కోరారు. ఆ తర్వాత నివాసం నుంచి పడమటి ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి తమ ఇంటిదేవుడు అయిన పడమటి ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అయిన డా. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ఇంటివద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్తల్, మాగనూరు నర్వ మండలాలతో పాటు మక్తల్ టౌన్ నుంచి మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇతర పార్టీలకు చెందిన సుమారు 800ల మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గంను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సంగంబండ ప్రాజెక్టులో మిగిలిపోయిన బండరాయిని తొలగిస్తే సుమారు 16 గ్రామాలకు 25 వేల ఎకరాలకు పైగా సాగునీరు వచ్చే అవకాశం ఉందని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఎందుకు బండరాయి తొలగించలేకపోయారని ప్రశ్నించారు. నాలుగోసారి అవకాశం ఇస్తే బండరాయి తొలగిస్తానని హామీ ఇస్తున్నారని మూడుసార్లు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. హామీ ఇచ్చిన వంద పడకల ఆసుపత్రి ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అలంపూర్ బిఆర్ఎస్ నాయకులు అపోహలు నమ్మవద్దు

- ముఖ్యమంత్రి కెసిఆర్ తనపేరే ప్రకటించారు
- బిఫామ్ తనకే వస్తుంది.. తాను పార్టీ మారడంలేదు
- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల, అక్టోబరు30 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ టికెట్ బిఫామ్‌పై వస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని బిఫామ్ తనకే వస్తుందని ముఖ్యమంత్రి రెండు నెలల క్రితమే తనపేరు ప్రకటించారని బిఫామ్ మాకు ఇచ్చారని మరోవర్గం ప్రచారం చేసుకుంటూ తప్పుగా ప్రకటించే నాయకుల మాటల వల్ల విపక్షాల పార్టీలకు మేలుచేసే విధంగా ఉన్నాయని కార్యకర్తలు ఆందోళన చెందకుండా సమన్వయం పాటించాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం వివరించారు. సోమవారం అలంపూర్ పట్టణంలోని జడ్పీటిసి శంషాద్ ఇస్మాయిల్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ కొంతమంది నాయకులు బిఫామ్ వచ్చిందని పార్టీలో సభ్యత్వం లేని వారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నంటూ ప్రచారం చేసుకుంటూ అధిష్టానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అభ్యర్థిని ప్రకటించిన సీఎం కెసిఆర్ ఆదేశాలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేయడం శోచనీయమన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తూ పార్టీని తప్పుదోవ పట్టిస్తూ ఆయోమయానికి గురిచేసిన నాయకుల పట్ల అధిష్టానం గమనిస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో పార్టీలో జరుగుతున్న తీరుపట్ల ప్రజలు అపోహలకు పోకుండా ఇతరులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మకుండా ఉండాలని త్వరలోనే బిఫామ్ టికెట్టు ముఖ్యమంత్రి కెసిఆర్ తనకే ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. అధిష్టానాన్ని గౌరవిస్తామని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంపాటించాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు భరోసా కల్పించారు. అమ్మవారి ఆలయంలో ప్రచార రథానికి పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు సోమవారం అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ అమ్మవారి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం తనయుడు డా. అజయ్, ఎన్ఆర్ఐ సెల్ కొంగల రవి పూజలు చేసి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం సాలు పహిల్వాన్ దర్గాలో ప్రార్థన చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- 6 గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరుస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు30 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎండా ఎగురవేస్తామని, పార్టీ అధిష్టానం మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీలను అర్హులందరికి అందిస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజాపూర్ మండలంలోని ఇబ్రహీంపల్లికి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అనిరుద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికికాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అరాచక పాలనకు ప్రజలే బుద్దిచెబుతారన్నారు. వచ్చేదికాంగ్రెస్ ప్రభుత్వమే అనిధీమా వ్యక్తం చేశారు. **జడ్చర్లలో:** జడ్చర్ల కే ంద్రంలోని 16వ, 17వ, 18వ, వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అశ్రద్‌తో పాటు 300 మంది కార్యకర్తలు నేడు జడ చర్ల నియోజకవర్గం కా ంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి జనంపల్లి అనిరుద్‌రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండు వాలు వేసి వారిని పార్టీలోకి అహ్వానించారు.





కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిరుధ్‌రెడ్డి

# తండాలకు కొత్తకళ

- గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కెసిఆర్‌దే
- జడ్చర్ల మండలం తండాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



తండాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 30 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల మండలంలో పర్యటిస్తున్నారు. మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మూలస్థంభ తండా, నేలబండ తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏండ్ల నుండి తండాలను ఏ నాయకులు పట్టించుకోలేదని తెలంగాణ వచ్చాకే సీఎం కెసిఆర్ ఆలోచనల మేరకే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వాటిని అభివృద్ధి పథంలో నిలుపుతున్నారని అన్నారు. మారుమూల తండాల్లో సైతం ఇంటింటికి తాగునీరు లభిస్తుందని, 24 గంటల కరెంటు సౌకర్యవంతమైన బిటిరోడ్లతో రవాణా మెరుగు పడిందని తెలిపారు. పదేళ్ల క్రితం తండాలను ప్రస్తుతం తండాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలని, చర్చలు జరపాలని కోరారు. పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని మద్దతుగా నిలవాలని కోరారు. కారు గుర్తుకు ఓటువేసి లక్ష మెజార్టీ దిశగా కృషి చేయాలని కోరారు.

## సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు బందోబస్తు



సీఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త:** జిల్లాలో నవంబర్ 6వ తేదీన నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సీఎం పర్యటన సందర్భంగా సభాస్థలి, గ్యాలరీలు, హెలిప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లు పరిశీలించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భారీకేడ్స్, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా జిల్లాలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీలు కె. సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సిఐలు రవిబాబు, రామ్‌లాల్, ఎస్సైలు విజయ్‌కుమార్, పర్వతాలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వర్కూర్ గ్రామ యువకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వర్కూర్ గ్రామ యువకులు

**మాగనూరు, అక్టోబరు30 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వర్కూర్ గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున వాకిటి శ్రీహరి అధ్యక్షతను బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరి గాయి. వర్కూర్ గ్రామ యువకులు పెద్ద ఎత్తున స్థానిక ఉపసర్పంచ్, వార్డు మెంబర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరందరికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సందీప్, అనిల్‌కుమార్, సంజీవ్‌కుమార్‌తో పాటు గ్రామ ఉపసర్పంచ్ కొర్ల కృష్ణయ్య, మార్డు మెంబర్ రమేష్, సీనియర్ నాయకులు పొర్ల బుజ్జప్పతో పాటు 50 మంది యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు.

## మద్యం పట్టివేత: కేసు నమోదు



**చిన్నచింతకుంట, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో బెల్టు షాపులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో పోలీసులు బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలపై దృష్టి పెట్టారు. తాజాగా సోమవారం సీతారాంపేటలో గోరె నాయక్ ఇంటిపై దాడి చేసి సుమారు రూ. 14 వేల విలువ గల మద్యం సీసాలను పట్టుకున్నారు. అదేవిధంగా పర్దీపూర్ గ్రామానికి చెందిన ప్యాట కొండలు రూ. 7700 విలువ గల మద్యం సీసాలను తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. బెల్టు షాపులను నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**బిజినేపల్లి, అక్టోబరు30 ప్రభాతవార్త:** గుడ్ల నర్వ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెసిఆర్ పదేళ్ల పరిపాలనతో పాటు బిఆర్ఎస్ పార్టీ పథకాలతో పాటు, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మర్రి కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేష్‌రావు, టిఆర్ఎస్ నాయకులు వినయ్‌రావు పాల్గొన్నారు.

## ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థిగా గడ్డం ఎల్లప్ప



**భూత్పూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ప్రజా ఏక్తా పార్టీ దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా భూత్పూర్‌కు చెందిన గడ్డం ఎల్లప్పకు టికెట్ కేటాయించారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ఎల్లప్పకు సోమవారం రాత్రి బీ ఫారమ్ అందించారు. ఎల్లప్ప ఆమ్ ఆద్మీ పార్టీ దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జీగా గత కొంత కాలం కొనసాగారు. ఆప్ ఈ సారి తెలంగాణ రాష్ట్రంలోఎక్కడా తన అభ్యర్థులను నలబెట్టక పోతుం డడంతో ఎల్లప్ప ప్రజా ఏక్తా పార్టీలో చేరి బీ ఫారమ్ తెచ్చుకున్నారు. గతంలో ఎల్లప్ప గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో కూడా పోటీ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి మాజీ కౌన్సిలర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి మహబూబనగర్‌లో ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని ఇత ర పార్టీల నుండి క్యూ కడుతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బిజెపికి చెం దిన 42వ వార్డు మాజీ కౌన్సిలర్ గోనెల పల్లవి, ఆమె భర్త గోనెల విజయ్ కుమార్, కుమ్మరివాడికి చెందిన బిజెపి సీనియర్ నా యకుడు శంకర్, మినిస్టర్ క్యాంపు కార్యాల యంలో మంత్రి సమక్షంలో అధికార బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. గత పదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, దేశంలోనే నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల సతీష్, కట్టా ఆనంద్ ఉన్నారు.

